# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 69 ఆదివారం 07-12-2025 పేజీలు : 8 వెల : 5/-

Website:- https://www.crimecounter.in/



క్రై కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## రాష్ట్రపతి విందులో పుతిన్ ఏమేం తిన్నారు..

పుతిన్ పర్యటన ముగింపు సందర్భంగా ఆయనకు రాష్ట్రపతి భవన్‌లో గ్రాండ్‌గా స్పెషల్ విందును ఏర్పాటు చేశారు. రకరకాల వంటకాలతో పుతిన్ కడుపు నింపారు. ఈ పుతిన్ డిన్నర్ మెనూలో భారత వంటకాలే కాకుండా నేపాలీ వంటలు కూడా రుచి చూపించారు. అయితే ఈ విందు డిన్నర్ పార్టీ పూర్తిగా వెజ్ వంటకాలతో నిండిపోయింది. ఇంతకీ పుతిన్‌కు ఎలాంటి ఫుడ్ ఐటెమ్స్ వడ్డించారు, ఆ మెనూ ఏంటి అనేది ఈ స్టోరీలో చూద్దాం. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. 4 ఏళ్ల తర్వాత భారత పర్యటనకు వచ్చి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఈనెల 4వ తేదీన ఢిల్లీలో దిగిన పుతిన్.. రెండు రోజులు ఉండి.. డిసెంబర్ 5వ తేదీన రాత్రి తిరిగి రష్యా వెళ్లిపోయారు. అయితే భారత పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లే ముందు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాత్రి రాష్ట్రపతి భవన్‌లో పుతిన్‌కు ఇచ్చిన ప్రత్యేక విందు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులోనే అనేక రకాల వంటలను పుతిన్ రుచి చూశారు. భారత్, రష్యా దేశాధినేతలతోపాటు.. మంత్రులు, దౌత్యవేత్తలు, ఇతర ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు. అయితే ఈ రాష్ట్రపతి విందులో పూర్తిగా శాఖాహార వంటకాలను వడ్డించడం విశేషం. పుతిన్ కోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన శాఖాహార విందులో భారతీయ, నేపాలీ రుచులు కలిసి ఉన్నాయి. ఆరోగ్యకరమైన మునగాకు సూప్, కాశ్మీరీ వాల్‌నట్ చట్నీతో కూడిన గుచ్చి దూన్ చెటిన్ (మష్రూమ్), జోల్ మోమో (నేపాలీ వంటకం), జాఫ్రానీ పన్నీర్ రోల్ వంటి రకరకాల వంటకాలు మెనూలో ఉన్నాయి. ఇక ఈ విందులో కేసర్-పిస్తా కుల్ఫీ, బాదం హల్వా వంటి వింటర్ డెజర్ట్‌లు కూడా ఉన్నాయి. సూప్‌లు, స్పెషల్ అపెటైజర్‌లుఈ విందులో భాగంగా వడ్డించిన అపెటైజర్‌లు, సూప్‌లు పోషకాలతో కూడిన ఐటెమ్స్ అందించారు. మునగాకు సూప్ మునగాకు, పెసర పప్పుతో తయారు చేసిన ఈ హెల్తీ సూప్‌ను కరివేపాకుతో గార్నిష్ చేసి ఇచ్చారు. ఇది త్వరగా జీర్ణం అయ్యేందుకు ఉపయోగపడుతుంది. గుచ్చి దూన్ చెటిన్ కాశ్మీరీ వాల్‌నట్ చట్నీతో నింపిన మోరెల్ మష్రూమ్స్‌తో తయారు అపెటైజర్ గుచ్చి దూన్ చెటిన్‌ను కూడా మెనూలో చేర్చారు. కాలే చనే కే షికంపురినల్ల శనగల నుంచి తయారు చేసిన ఈ కబాబ్‌లను పుదీన చట్నీ, షీర్‌మల్ బ్రెడ్ (మొఘల్ రోటీ)తో కలిపి వడ్డించారు. ఏ దేశం ఒంటరి కాదు.. పుతిన్ భారత పర్యటనపై స్పందించిన చైనా.. అమెరికాకు మెసేజ్‌వెజిటబుల్ జోల్ మోమో నేపాలీ రుచిగల జోల్ మోమోలను వాటర్ చెస్ట్‌నట్, కారంగా ఉండే టమాటా సాస్‌తో వడ్డించారు. ప్రధాన వంటకాలు (మెయిన్ కోర్స్) రిచ్ గ్రేవీలు, సీజనల్ కూరగాయలతో కూడిన వంటకాలు మెయిన్ కోర్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మిత్ర దేశాలను ఎంచుకునే హక్కు భారత్‌కు ఉంది.. పుతిన్ పర్యటన వేళ జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు జాఫ్రానీ పన్నీర్ రోల్ పన్నీర్, డ్రై ఫ్రూట్స్‌తో తయారు చేసిన జాఫ్రానీ పన్నీర్ రోల్‌కు కుంకుమపువ్వు ఫ్లేవర్‌తో అందించారు. పాలక్ మేతీ మట్టర్ కా సాగ్ పాలకూర, మెంతి ఆకులను పచ్చి బఠాణీలతో బాగా వండి.. ఆవాలతో తాళింపు వేసిన ఒక రకమైన గ్రేవీ పాలక్ మేతీ మట్టర్ కా సాగ్‌ను కూడా వడ్డించారు. తందూరీ భర్వాన్ ఆలూ మసాలాలు, పెరుగుతో నానబెట్టిన బంగాళాదుంపలను తందూర్‌లో గ్రిల్ చేసి వడ్డించారు. ఆచారీ బైంగన్ ఆవకాయ మసాలాలతో వంకాయలను స్వీట్, హాట్‌గా వండారు. యెల్లో దాల్ తడ్కా ప్రతి భారతీయుల ఇంట్లో నిత్యం చేసుకునే.. పప్పును అందించారు. అందులో ఇంగువ కూడా వేశారు. జీలకర్రతో తాలింపు వేసి వడ్డించారు. డ్రై ఫ్రూట్ సాఫ్రన్ పులావ్ బాస్మతి బియ్యంతో వండిన పులావ్‌ను కుంకుమపువ్వు ఫ్లేవర్‌తో రుచికరంగా వండారు. భారతీయ బ్రెడ్స్ బిస్కటీ రోటీ, లచ్చా పరాఠా, సతానాజ్ రోటీ, మిస్సీ రోటీ, మగాజ్ నాన్ వంటి రకరకాల భారతీయ రోటీలను ఉంచారు. స్వీట్స్, డెజర్ట్స్ విందు చివరలో వడ్డించిన స్వీట్స్, స్నాక్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. బాదం హల్వా వేయించిన బాదాం, ఇతర నట్స్‌తో గార్నిష్ చేసిన బాదాం హల్వాను పుతిన్‌కు వడ్డించారు. కేసర్-పిస్తా కుల్ఫీ కుంకుమపువ్వు, పిస్తా, యాలకులతో చేసిన రిచ్ ఇండియన్ ఐస్ క్రీమ్ (కుల్ఫీ) డెజర్ట్‌లలో ఆకర్షణగా నిలిచింది. ఇవే కాకుండా ఫ్రెష్ ఫ్రూట్స్, గుడ్ సందేశ్ (బెంగాలీ స్వీట్), మురుకులు ఏర్పాటు చేశారు. సలాడ్స్‌లో ఖామన్ కక్డీ, మామిడి చట్నీ, గోంగూర చట్నీ వంటివి ఉన్నాయి. గెస్ట్‌లకు ఆరెంజ్, దానిమ్మ, అల్లం, క్యారెట్ కలిపిన యాంటీ ఆక్సిడెంట్స్ రిచ్ జ్యూస్‌ను కూడా అందించారు.



## ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్..




రాష్ట్రంలో అవినీతి పెరిగిపోతోంది. హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో సోదాల్లో రూ.100 కోట్ల అక్రమాస్తులు బయటపడ్డాయి. ఉన్నతాధికారుల అవినీతిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో అవినీతి, అక్రమాస్తులు, లంచం కేసుల్లో ఉన్నతాధికారులు పట్టుబడుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అదనపు కలెక్టర్ స్థాయిలో ఉన్న వ్యక్తి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే రెండు కీలకమైన అవినీతి కేసులు వెలుగులోకి రావడం ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. తాజాగా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శుక్రవారం (డిసెంబర్ 5) హనుమకొండ జిల్లాలో ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడుల్లో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వెంకట్ రెడ్డి అదనపు కలెక్టర్‌గా పనిచేయడంతో పాటు, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో.. ఓ ప్రైవేట్ స్కూల్‌కు సంబంధించిన రెన్యువల్ ఫైల్‌ను క్లియర్ చేసేందుకు పాఠశాల యాజమాన్యం నుంచి ఆయన లంచం డిమాండ్ చేశాడు. రూ. 60 వేలు లంచం తీసుకుంటుండగా కలెక్టరేట్ కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. ఉన్నత స్థానంలో ఉండి కూడా లంచానికి పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతకుముందు రోజు గురువారం ( డిసెంబర్ 4 ) రంగారెడ్డి జిల్లాలో ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సదరు అధికారి అక్రమాస్తులకు సంబంధించిన కీలక పత్రాలు లభించాయి. ఏసీబీ లెక్కల ప్రకారం.. సుమారు 100 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ ఆ అధికారిపై పలు కేసులు నమోదు చేసింది. ఈ వరుస అరెస్టుల నేపథ్యంలో ఉన్నతాధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ హెచ్చరిస్తోంది. లంచాల కోసం ప్రజల్ని పీడిస్తే ఉద్యోగాలు పోవటంతో పాటు జైలు జీవితం గడపాల్సి వస్తోందని అంటున్నారు. అందుకే ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించాలని సూచిస్తున్నారు.

## విద్యార్థులకు ఎగిరిగంతేసే వార్త..

### 4 రోజులు సెలవులు..



తెలంగాణలో విద్యార్థులు, ఉద్యోగులకు క్రిస్మస్ సందర్భంగా చల్లని కబురు అందింది. 2025 డిసెంబర్ చివరి వారంలో వరుసగా నాలుగు రోజులు సెలవులు లభించనున్నాయి. క్రిస్మస్ (గురువారం, డిసెంబర్ 25), బాక్సింగ్ డే (శుక్రవారం, డిసెంబర్ 26), నాల్గవ శనివారం (డిసెంబర్ 27), ఆదివారం (డిసెంబర్ 28) కలిసి రావడంతో ఈ లాంగ్ వీకెండ్ అవకాశం వచ్చింది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు బాక్సింగ్ డే సాధారణ సెలవుగా ఉంది. విద్యార్థులు, ఉద్యోగులు ఈ సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న డిసెంబర్ మాసంలో.. తెలంగాణలోని ఉద్యోగులు, విద్యార్థులకు క్రిస్మస్ పండుగ ఒక తీపి కబురు తీసుకొచ్చింది. 2025 సంవత్సరం చివరి నెలలో.. కొన్ని రోజులు మాత్రమే సెలవులు ఉన్నప్పటికీ.. క్రిస్మస్ సెలవులు వారాంతపు సెలవులతో కలిసి వచ్చి.. వరుసగా నాలుగు రోజుల లాంగ్ వీకెండ్‌ను అందించే అవకాశం ఉంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం.. డిసెంబర్ 2025లో సాధారణంగా ఆరు రోజులు సెలవులు ఉన్నాయి. వీటిలో అన్ని ఆదివారాలు (07, 14, 21, 28), రెండో శనివారం (13), నాల్గవ శనివారం (27), క్రిస్మస్ (25) ఉన్నాయి. క్రిస్మస్ మరుసటి రోజు బాక్సింగ్ డే (26) కూడా తెలంగాణ ఉద్యోగులకు సాధారణ సెలవుగా ఉంది. డిసెంబర్ 25 (గురువారం) క్రిస్మస్ సందర్భంగా అందరికీ ఈ రోజు సెలవు ఉంటుంది. డిసెంబర్ 26 (శుక్రవారం) బాక్సింగ్ డే ఉద్యోగులకు ఆప్షనల్ హాలిడే కాగా.. విద్యార్థులకు సెలవు ఉంటుంది. ఇక డిసెంబర్ 27 (శనివారం) నాల్గవ శనివారం సాధారణ సెలవు ఉంటుంది. కొన్ని పాఠశాలలో నాల్గవ శనివారం సెలవు ఉండకపోవచ్చు.. ఈ రోజు లీవ్ తీసుకుంటే.. డిసెంబర్ 28 వారాంతపు సెలవుతో.. మొత్తం 4 రోజుల పాటు ఎంజాయ్ చేయవచ్చు. ఈ విధంగా.. డిసెంబర్ 25 నుంచి 28 వరకు వరుసగా నాలుగు రోజులు సెలవులు లభించనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు, ఈ లాంగ్ వీకెండ్‌ను మరింత పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. క్రిస్మస్ ముందు రోజు.. డిసెంబర్ 24 (క్రిస్మస్ ఈవ్)ను ప్రభుత్వం ఐచ్ఛిక సెలవుగా ప్రకటించింది. ఉద్యోగులు ఈ ఒక్క రోజు సెలవు తీసుకుంటే.. వారికి డిసెంబర్ 24 నుంచి డిసెంబర్ 28 వరకు ఐదు రోజులు సెలవులు కలిసి వచ్చే అవకాశం ఉంటుంది. సాధారణంగా.. ఉద్యోగులు డిసెంబర్ 27 (శనివారం) నాడు సెలవు తీసుకుంటే వరుసగా నాలుగు రోజులు వీకెండ్ ఎంజాయ్ చేసే అవకాశం ఉండగా.. ఈసారి డిసెంబర్ 26 (శుక్రవారం) కూడా సెలవు కావడంతో.. వారికి ఎటువంటి అదనపు సెలవు అవసరం లేకుండానే నాలుగు రోజుల విరామం దొరకడం కలిసి వచ్చే అంశం. క్రైస్తవ విద్యా సంస్థలకు డిసెంబర్ 21 నుంచి 28 వరకు 8 రోజుల పాటు సుదీర్ఘ సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ చల్లని వాతావరణంలో దొరికిన ఈ విరామాన్ని కుటుంబ సభ్యులతో గడపడానికి.. విహార యాత్రలు చేయడానికి చాలా మంది ప్లాన్ చేసుకుంటున్నారు.

## ఆ జిల్లాకు వరాల జల్లు..



నల్గొండ జిల్లా దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు రూ.11.33 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపే నూతన అభివృద్ధి మాడల్‌ను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తామని, పడావు పడిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. లంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. స్వయం సహాయక మహిళా సంఘాలకు భారీ ఆర్థిక చేయూతను అందించింది. నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన 'ప్రజా పాలన ఉ ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.11.33 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళా సంఘాలకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి.. ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే సరికొత్త మాడల్‌ను త్వరలో ప్రకటించబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెలలో జరగబోయే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' గురించి వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును.. అలాగే భవిష్యత్తులో తెలంగాణను అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వరి ఉత్పత్తి, శాంతిభద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణలో నిరుపేదలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో సన్నబియ్యం ఇవ్వడం లేదని తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని.. గిరిజన ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. దేవరకొండకు నర్సింగ్ కాలేజీని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల పాటు పడావు పడిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. దేవరకొండ మున్సిపాలిటీలో రూ.13 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.50 కోట్లతో సీసీ డ్రైన్లు, రూ.2.5 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మాజీ ఎంపీ ఎస్. జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.6 కోట్ల నిధులు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బాధ్యత, బీఎన్ఆర్ పార్క్ , ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని.. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపి సమీక్ష చేయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పార్కులో జింకల వేట.. వీడిన మిస్టరీ..



ఖమ్మం జిల్లా సత్తుపల్లి అర్బన్ పార్కులో జరిగిన జింకల వేట కేసులో మరో ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోదరుడి కుమారుడు మెచ్చా రఘు ఉన్నాడు. గత నెలలో నాటు తుపాకులతో 5 జింకలను వేటాడినట్లు డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఈ వేటకు అటవీ శాఖ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి గోపీకృష్ణ సహకరించినట్లు తేలడంతో.. అతడిని సస్పెండ్ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు, వన్యప్రాణి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి అర్బన్ పార్కులో జరిగిన జింకల వేట కేసులో జిల్లా అటవీ శాఖ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ అమానుష ఘటనకు పాల్పడినట్లుగా గుర్తించిన మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోదరుడి కుమారుడు మెచ్చా రఘు ప్రధాన నిందితుల్లో ఒకరిగా ఉండటం తీవ్ర సంచలనం సృష్టించింది. జిల్లా అటవీ శాఖ అధికారి (ఐఎఫ్‌ఓ) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 24వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నీలాద్రి అర్బన్ పార్కులో ఈ వేట జరిగింది. నిందితులు నాటు తుపాకులతో వచ్చి ఐదు జింకలను వేటాడి చంపినట్లుగా గుర్తించారు. మాజీ ఎమ్మెల్యే బంధువు మెచ్చా రఘు అతని స్నేహితులతో కలిసి అదే ప్రాంతంలో అటవీ శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న గోపీకృష్ణ సహకారం తీసుకుని ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. నిందితులు గోపీకృష్ణ సహాయంతో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మార్చి.. అధికారులను ఏమార్చేందుకు ప్రయత్నించినట్లు డీఎఫ్‌వో తెలిపారు. అయితే.. ఇతర సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించగలిగామని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో మొదటగా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన అధికారులు.. తాజాగా మరో ఇద్దరు ప్రధాన నిందితులైన మెచ్చా రఘు , కుంజా భరత్‌ను అరెస్టు చేసి.. రిమాండ్‌కు పంపించారు. నిందితుల్లో రఘు, భరత్, గోపీకృష్ణ, శ్రీరామ్ ప్రసాద్ అనే వ్యక్తులు ఉన్నారని.. వీరు ఒక ప్రొఫెషనల్ షూటర్‌ను కూడా తీసుకువచ్చినట్లు తెలిసిందని డీఎఫ్‌వో తెలిపారు. ఘటన అనంతరం వివిధ ప్రాంతాలకు పారిపోయి తలదాచుకున్న నిందితులను పట్టుకోవడానికి ఖమ్మం సీపీ (జూ), భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీల సహకారం తీసుకున్నట్లు డీఎఫ్‌వో పేర్కొన్నారు. ఈ వేటకు సహకరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి గోపీకృష్ణను ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఇండిగో సంక్షోభం.. ఆర్టీసీ బంపరాఫర్..




నిర్వహణ లోపంతో పెద్ద సంఖ్యలో ఇండిగో విమానాల రద్దు కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి బెంగళూరు, చెన్నైకు స్లీపర్ బస్సులు నడిపేందుకు ముందుకు వచ్చింది. భారతీయ రైల్వే కూడా పలు రైళ్లకు అదనపు బోగీలను జోడించింది. కేంద్ర ప్రభుత్వం ఇండిగో తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రీఫండ్ త్వరగా చెల్లించాలని ఆదేశించింది. ఈ సమస్యపై కేంద్రం నేడు కీలక సమావేశం నిర్వహించనుంది. నిర్వహణ లోపం కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో పలు విమానాలను రద్దు చేస్తోంది. నేడు కూడా 400 విమానలను రద్దు చేసింది. ఇండిగో నిర్ణయం వల్ల ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పని నిమిత్తం వెళ్లల్సిన వారు విమానాశ్రయంలో చిక్కుకుని ఇబ్బంది పడుతున్నారు. ఇతర విమానయాన సంస్థలను ఆశ్రయిస్తే.. అవి ధరలను భారీగా పెంచి ప్రయాణికులను దోచుకుంటున్నాయి. విమానాల రద్దు గురించి ముందే సమాచారం ఇవ్వకపోవడంతో ప్రయాణికులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇండిగో మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఇండిగో విమానాల రద్దు నేపథ్యంలో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి తెలంగాణ ఆర్టీసీ ముందుకు వచ్చింది. ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాన నగరాలైన బెంగళూరు, చెన్నైకు ప్రత్యేకంగా స్లీపర్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ ముందుకు వచ్చింది. శనివారం సాయంత్రం 4.30 గంటలకు ఈ ఆర్టీసీ స్లీపర్ బస్సులు.. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నుంచి బయల్దేరనున్నాయి. శనివారం సాయంత్రం నుంచి శంషాబాద్ విమానాశ్రయం అరైవల్ ర్యాంప్ ఓ పిల్లర్ నంబర్ 08 దగ్గర నుంచి 2 స్లీపర్ బస్సులు నడపనుంది. ఇవాళ సాయంత్రం 4.30 గంటలకు చెన్నై, బెంగళూరుకు ఒకటి చొప్పున బస్సులు బయలు దేరనున్నాయి. చెన్నై వెళ్లడానికి ఒక వ్యక్తికి టికెట్ ధర రూ. 2110, బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులకు ఒక్కొక్కరికి రూ. 1670 గా ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. వీటితో పాటు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి విశాఖ, కాకినాడ, రాజమండ్రి వరకు అదనపు బస్సులు జోన్ డీ నుంచి నడవనున్నాయి.

# పట్టాల మధ్యలో కారు..

సాధారణంగా రైల్వే గేటు వద్ద ట్రైన్ వస్తున్న సమయంలో గేటు తీయడం.. ఆ తర్వాత గేటు వేయడం లాంటివి చేస్తుంటారు. అలాగే తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో కునారం రైల్వే గేటు వద్ద గేట్ మ్యాన్ అలానే చేశాడు. అయితే పట్టాల దాటుతున్న కారు ఇంకా బయటకు వెళ్లకుండానే సడన్‌గా గేటు పడిపోయింది. ఎంతకీ ఆ గేటు తెరుచుకోలేదు. ఇటు వైపు చూస్తే.. రైలు దూసుకొస్తుంది. కారులో ఉన్న వ్యక్తికి టెన్షన్ మొదలైంది. అక్కడే చూస్తున్న వారికి ఏం జరుగుతిందో అర్థం కాని పరిస్థితి. చివరికి అధికారుల అప్రమత్తతతో పెద్ద ప్రమాదం నుంచి భయటపడ్డారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కునారం రైల్వే గేటు వద్ద ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఒక వ్యక్తి తన కారులో రైల్వే పట్టాలు దాటుతుండగా.. ఒక్కసారిగా గేటు పడిపోవడంతో కారు పట్టాలపైనే నిలిచిపోయింది. సరిగ్గా అదే సమయంలో.. ఆ మార్గంలో ఒక రైలు దూసుకొస్తుండటం చూసిన అక్కడి ప్రజలు.. కారులో ఉన్న డ్రైవర్ తీవ్ర టెన్షన్‌కు, భయాందోళనలకు గురయ్యారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియక రైల్వే గేటు వద్ద భయాందోళనలకు మారింది. హనుమంతునిపేటకు చెందిన ఒక వ్యక్తి తన కారులో పెద్దపల్లి వైపు వస్తున్నారు. సాధారణంగా కునారం రైల్వే గేటు వద్ద ఒకవైపు గేటు తెరుచుకోవడంతో ఆయన తన కారును పట్టాలపైకి పోనిచ్చారు. కానీ... కారు పట్టాలు పూర్తిగా దాటకముందే, అకస్మాత్తుగా అవతలి వైపు గేటు బలంగా కిందకు పడిపోయింది. రెండు గేట్ల మధ్య, కారు రైలు పట్టాలపైనే పూర్తిగా నిలిచిపోయింది. డ్రైవర్ ఎంత ప్రయత్నించినా గేటు తెరుచుకోలేదు. అదే సమయంలో. దూరం నుంచి ఒక రైలు వేగంగా వస్తున్న శబ్దం వినిపించింది. ఇది గేటు వద్ద ఉన్న ప్రతి ఒక్కరిలోనూ గుండె వేగాన్ని పెంచింది. కారులో ఉన్న వ్యక్తికి ప్రాణభయం పట్టుకుంది. ఈ అనూహ్య ఘటనతో గేట్‌మ్యాన్ కూడా తత్తరపడిపోయారు. గేటుకు ఏమైందో.. ఎందుకు తెరుచుకోవడం లేదో అర్థం కాలేదు. విషయం తీవ్రతను గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే అత్యవసర సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించారు. వెంటనే స్పందించిన అధికారులు వస్తున్న రైలును ప్రమాద స్థలానికి కొంత దూరంలోనే నిలిపివేయించారు. ఈ నిర్ణయం కారు డ్రైవర్‌కు, గేటు వద్ద నిలిచి ఉన్న ప్రజలకు పెద్ద ఊరట ఇచ్చింది. రైలు ఆగిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత.. రైల్వే సిబ్బంది గేటుకు మరమ్మతులు చేయడానికి ప్రయత్నించారు. అయితే.. మరమ్మతులు చేసినప్పటికీ గేటు తెరుచుకోలేదు. గేటు సమస్య పరిష్కారం కాకపోవడంతో, ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన పలు రైళ్లను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. చాలా సమయం తర్వాత పాటు మరమ్మతులు చేయడంతో... ఎట్టకేలకు సమస్య పరిష్కారమై, కారు సురక్షితంగా బయటకు రాగలిగింది.



# మూడో వన్డేలో భారత్ విక్టరీ.. రివేంజ్ డన్..!



దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను భారత్ సొంతం చేసకుంది. విశాఖపట్నం వేదికగా జరిగిన మూడో వన్డేలో గెలుపొందిన టీమిండియా.. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటైంది. 271 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా మరో పది ఓవర్ల ఆట మిగిలి ఉండగానే చేధించింది. 39.5 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించి.. 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. యశస్వి జైశ్వాల్ సెంచరీ చేయగా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. శనివారం విశాఖ వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పర్యాటక సౌతాఫ్రికాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఆ జట్టు నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. దీంతో సిరీస్ కైవసం చేసుకుంది. టెస్ట్ సిరీస్‌లో 0-2తో వైట్‌వాష్‌కు రివేంజ్ తీర్చుకుంది. నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా ముందు దక్షిణాఫ్రికా 271 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. అయితే ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన రోహిత్, జైశ్వాల్ జోడీ.. రన్ ఛేజ్‌ను ఏకపక్షంగా మార్చింది. ఈ సిరీస్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయని..జైశ్వాల్ సెంచరీతో అదరగొట్టాడు. కెప్టెన్ రోహిత్ శర్మ.. హాఫ్ సెంచరీ కొట్టాడు. వన్ డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లీ.. పరుగుల వరద కంటిన్యూ చేశాడు. అజేయ హాఫ్ సెంచరీ సాధించాడు. తొలుత నిదానంగా ఇన్నింగ్స్ ప్రారంభించిన జైశ్వాల్.. చివర్లో వేగం పెంచాడు. 111 బంతుల్లో మూడంకెల మార్కు అందుకున్నాడు. 23 ఏళ్ల జైశ్వాల్‌కు ఇది నాలుగో వన్డే మ్యాచ్ కాగా తొలి వన్డే శతకం సాధించాడు. రోహిత్ శర్మ 73 బంతుల్లో 75 పరుగులు చేశాక ఔట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ.. టీ20 తరహాలో సత్తాచాటాడు. 40 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన అతడు.. మరో 5 బంతుల్లో మరో 15 పరుగులు స్కోరు చేశాడు. జైశ్వాల్.. 121 బంతుల్లో 116 పరుగులతో అజేయంగా నిలిచాడు. కోహ్లీ 45 బంతుల్లో 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు రాణించడంతో టీమిండియా 39.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. దీంతో సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. టెస్ట్ సిరీస్‌లో సౌతాఫ్రికా 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. కానీ తాజాగా రోహిత్, కోహ్లీ లాంటి సీనియర్ల రాకతో భారత్.. వన్డే సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. డిసెంబర్ 9 నుంచి టీ20 సిరీస్ ప్రారంభం అవుతుంది.

# బాలయ్యతో బాక్సాఫీస్ క్లాష్..?



బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' విడుదల వాయిదా మరోసారి చర్చనీయాంశమైంది. డిసెంబర్ 5న విడుదల కావాల్సిన ఈ చిత్రం నిర్మాతల ఆర్థిక ఇబ్బందుల కారణంగా చివరి నిమిషంలో వాయిదా పడింది. తాజాగా బుక్ మై షో యాప్‌లో ఈ సినిమా వచ్చే ఏడాది విడుదలగా చూపించడంతో అభిమానుల్లో గందరగోళం నెలకొంది. అయితే అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇండస్ట్రీ టాక్ ప్రకారం డిసెంబర్ 12, 19, 25 తేదీలు ఆప్షన్లుగా ఉన్నాయి. అవతార్ 3 పోటీ దృష్ట్యా డిసెంబర్ 25నే బెస్ట్ ఛాన్స్‌గా భావిస్తున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా తెరకెక్కిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ' అఖండ 2 ' తాజా పరిణామాలతో మరోసారి వార్తల్లో నిలిచింది. 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు మొదటి నుంచే భారీగా ఉన్నాయి. డిసెంబర్ 5న గ్రాండ్‌గా విడుదల కావాల్సిన ఈ చిత్రం, విడుదలకు కొన్ని గంటల ముందు అనూహ్యంగా వాయిదా పడటం సంచలనంగా మారింది. సినిమా కాపీ పూర్తయి, థియేటర్లలో ప్రదర్శనకు సిద్ధంగా ఉన్న దశలో వాయిదా పడటంతో ప్రేక్షకులు, అభిమానులు షాక్‌కు గురయ్యారు. నిర్మాతల ఆర్థిక సమస్యల కారణంగానే చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బయటికి రావడంతో మేకర్స్‌పై బాలయ్య అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో 'అఖండ 2' ఎప్పుడు విడుదలవుతుందన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ సినిమాపై తాజాగా నిర్మాతల నుంచి ఓ చిన్న అప్‌డేట్ వచ్చింది. త్వరలోనే బ్లాక్‌బస్టర్ తేదీతో తిరిగి వస్తామని నిర్మాతలు తెలిపినా, స్పష్టమైన విడుదల తేదీ మాత్రం ఇంకా ప్రకటించలేదు. అయితే ఈలోగా టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో ఓ కొత్త అప్‌డేట్ ఇచ్చింది. 'అఖండ 2' విడుదల 2026లో అంటూ యాప్‌లో చూపించడంతో సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన ఇంకా రాకుండానే బుక్ మై షో ఎందుకు వచ్చే ఏడాది అని అప్‌డేట్ చేసింది?... సంక్రాంతి బరిలో వస్తుందన్న అంచనాతోనే అలా చూపించారా? లేక ఆలస్యాన్ని బట్టి ఆటోమేటిక్‌గా అప్‌డేట్ జరిగిందా? అన్న సందేహాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే తప్పు తెలుసుకున్న బుక్ మై షో యాప్ తిరిగి 2025లో రిలీజ్ అని అప్‌డేట్ చేయడంతో ఈ ఏడాదే 'అఖండ 2' వస్తుందని ఫ్యాన్స్ నమ్మకంతో ఉన్నారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం 'అఖండ 2' ఎట్టి పరిస్థితుల్లో ఈనెలలోనే విడుదల కావాల్సి ఉందని తెలుస్తోంది. సంక్రాంతికి ఇప్పటికే భారీ సినిమాలు లైన్‌లో ఉండటంతో, ఆ సీజన్‌లో అఖండ 2కి డేట్స్ దొరికే అవకాశం దాదాపు లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. అందుకే డిసెంబర్‌లోనే రిలీజ్ చేయడం తప్ప నిర్మాతలకు మరో మార్గం కనిపించడం లేదని సమాచారం. ఈ నేపథ్యంలో మూడు తేదీలు ప్రధాన ఆప్షన్లుగా చర్చకు వస్తున్నాయి. డిసెంబర్ 12 ఒక ఆప్షన్‌గా ఉన్నప్పటికీ, ఆ రోజు ఇప్పటికే పలు మీడియం రేంజ్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఓ పెద్ద అడ్డంకి ఉంది. అదే 'అవతార్ 3'.

# నా సంగతి తర్వాత..



'అఖండ 2' రిలీజ్ సమస్యల మధ్య బండ్ల గణేష్ మాట్లాడిన పాత వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే గణేష్, రామ్ చరణ్‌పై ఒక సంఘటనను గుర్తుచేశారు. గోవిందుడు అందరివాడేలే విడుదలకు ముందు భారీ బకాయిలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, రామ్ చరణ్ తన రెమ్యూనరేషన్ కంటే ముందుగా "ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూసుకో, నా విషయం తర్వాత చూద్దాం" అంటూ ధైర్యం చెప్పాడని తెలిపారు. అఖండ 2 ఆర్థిక వివాదాలు నడుస్తున్న సమయంలో ఈ వీడియో వెలుగులోకి రావడంతో టాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. టాలీవుడ్‌లో నిర్మాతగా, రాజకీయ కార్యకర్తగా, సోషల్ మీడియాలో తన బహిరంగ వ్యాఖ్యలతో ఎప్పుడూ హైలైట్ అవుతూ ఉండే పేరు బండ్ల గణేష్ . ఆయన మాట్లాడితే వివాదం రావడం సహజంగా మారిపోయింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన 'గబ్బర్ సింగ్' ద్వారా స్టార్ ప్రొడ్యూసర్‌గా మారారు. ఆ తర్వాత చేసిన కొన్ని సినిమాలలో ఎదురైన సమస్యలు, ఆర్థిక వివాదాలు తరచూ ఆయన పేరును హాట్ టాపిక్‌గా మార్చాయి. తాజాగా 'అఖండ 2' సినిమా విడుదల సమస్యల నేపథ్యంలో బండ్ల గణేష్ చెప్పిన ఒక పాత సంఘటన మళ్లీ వైరల్ అవుతోంది. రామ్ చరణ్ గురించి ఆయన చెప్పిన సంగతులు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశం అయ్యాయి. ఇటీవల అఖండ 2 విడుదలకు గంట ముందు షోలు రద్దు కావడం, ప్రొడ్యూసర్స్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల సమస్యలు బయటపడటం సినీ పరిశ్రమను కుదిపేశాయి. చిన్న సినిమాలే కాకుండా స్టార్ హీరో బాలకృష్ణ చిత్రం ఇలాంటి సమస్యల్లో పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా కాపీ ఇప్పటికే థియేటర్లకు చేరినా, సమస్యలన్నీ ఒక్కసారిగా చుట్టుముట్టడం చూసి ఇండస్ట్రీలో నిర్మాతలు ఎదుర్కొనే కష్టాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఇదే సమయంలో బండ్ల గణేష్ గతంలో ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ గురించి చెప్పిన సంఘటన హైలైట్ అయింది. రామ్‌చరణ్ గురించి వచ్చిన ఆ వీడియోలో మాట్లాడుతూ.. ఆయన గతంలో నిర్మించిన ' గోవిందుడు అందరివాడేలే ' సినిమా సమయంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. ఆ చిత్రం విడుదలకు ముందు రోజు ఎంతోమంది వ్యక్తులకు డబ్బులు కట్టాల్సిన పరిస్థితిలో తానున్నానని, అలాగే హీరో రామ్ చరణ్‌కు తనకు రెండు కోట్లు రేమ్యూనరేషన్ బాకీ ఉన్నా, ఆ విషయం మీద చరణ్ ఎలా వ్యవహరించాడో బండ్ల గణేష్ చెప్పిన మాటలు నెటిజెన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. 'సినిమా రిలీజ్‌కు ముందు రోజు రామ్‌చరణ్ నన్ను ఇంటికి పిలవడంతో టెన్షన్ పడ్డా. అప్పటికే తనకి రూ.2 కోట్ల రెమ్యునరేషన్ బాకీ ఉంది. దీంతో చరణ్ ఇప్పుడు డబ్బుల గురించి అడుగుతాడేమో అనుకున్నా. అయితే చరణ్ ఇంటికి వెళ్లిన తర్వాత అసలు విషయం తెలిసింది. ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూడు. మిగతా వాళ్లందరికీ క్లియర్ చెయ్. నా రెమ్యూనరేషన్ తర్వాత చూసుకుందాం అని రామ్ చరణ్ నాకు ధైర్యం చెప్పి టీ, బిస్కట్లు ఇచ్చి పంపాడు' అని బండ్ల గణేష్ ఎమోషనల్‌గా వివరించారు. అంత చిన్న వయస్సులోనే రామ్ చరణ్ చూపిన మెచ్యూరిటీ, నిర్మాతల పట్ల చూపించిన గౌరవం నిజంగా గుర్తుంచుకోదగ్గదని అన్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ కూడా తనకు కొన్ని సందర్భాల్లో అండగా నిలబడ్డారని కూడా ఈ సందర్భంగా వెల్లడించారు.

## రూ.100 కోట్ల ప్రాజెక్టులో ఛాన్స్ కొట్టేసిన

# రూ.300 కోట్ల బ్యూటీ



'లోక చాప్టర్ 1 చంద్ర' చిత్రంతో భారీ విజయం సాధించిన మలయాళ నటి కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పుడు వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇటీవల ఆమె నటించిన 'లోక' చిత్రం బాక్సాఫీస్ వద్ద దాదాపు 300 కోట్ల వసూళ్లు సాధించి ఆమె కెరీర్‌లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది. ఈ విజయంతో కళ్యాణి క్రేజ్ పెరిగిపోయింది. తాజాగా తమిళ స్టార్ హీరో కార్తీ నటిస్తున్న రూ.100 కోట్ల బడ్జెట్ సినిమాకు ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. 'మార్షల్' అనే ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్స్ నిర్మిస్తుండగా, సముద్ర తీరాన్ని నేపథ్యంగా చేసుకున్న పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కనుంది. సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే కేవలం అందం సరిపోదు, టైమింగ్, సహనం, సరైన అవకాశాల ఎంపిక కూడా ఎంతో కీలకం. అలాంటి ప్రయాణంలో తనదైన గుర్తింపును క్రమంగా నిర్మించుకుంటూ ముందుకు సాగుతున్న నటి కళ్యాణి ప్రియదర్శన్. మలయాళ స్టార్ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా, 'స్టార్ కిడ్' అన్న ట్యాగ్‌కు పరిమితం కాకుండా తన నటనతోనే అవకాశాలు సంపాదించుకుంటూ కెరీర్‌లో ముందుకెళ్తోంది. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'హలో' సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైన కళ్యాణి, ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా తన అందం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత 'చిత్రలహరి'లో కీలక పాత్రలో నటించినా, తెలుగులో పెద్ద బ్రేక్ మాత్రం దక్కలేదు. దీంతో మలయాళ చిత్రసీమపై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఆమె, అక్కడ మంచి కథలు ఎంచుకుంటూ తన స్థానం బలపరుచుకుంది. మలయాళంలో వరుస సినిమాలు చేసి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న కళ్యాణి కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది తాజాగా విడుదలైన ' లోక చాప్టర్ 1 చంద్ర ' చిత్రం. ఈ సినిమాలో ఆమె చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కంటెంట్, స్క్రీన్‌ప్లే, ప్రెజెంటేషన్‌తో పాటు కళ్యాణి నటన కూడా సినిమా విజయంలో కీలకంగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం సుమారు 300 కోట్ల వరకు వసూళ్లు రాబట్టి ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. ఇది కళ్యాణి కెరీర్‌లోనే కాదు మలయాళ చిత్ర పరిశ్రమలోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలవడం విశేషం. ఈ విజయం తర్వాత ఆమె పేరు పాన్ ఇండియా స్థాయిలో వినిపించటం మొదలైంది. నిర్మాతలు, దర్శకులు ఆమె వైపు దృష్టి పెట్టడంతో కళ్యాణికి ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం 'జెన్నీ' అనే చిత్రంలో నటిస్తున్న కళ్యాణి తాజాగా ఓ భారీ బడ్జెట్ చిత్రంలో ఛాన్స్ కొట్టేసిందని సమాచారం. అది ఏకంగా 100 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఒక క్రేజీ ప్రాజెక్ట్ కావడం విశేషం. ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో కార్తీకి జంటగా ఆమె నటించనుంది. తెలుగులోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న కార్తీ, 'ఖైదీ', 'సర్దార్' వంటి చిత్రాలతో యాక్షన్, కంటెంట్ సినిమాలతో తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం ఆయన తన 29వ చిత్రంగా తెరకెక్కుతున్న 'మార్షల్' అనే పీరియాడికల్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాను తమిళ అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తుండగా, డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com